Reg No 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 21 { 1930 సం॥ జనవరి నెల } సంచిక 10

విషయములు

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, కందూరు.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, కమలాపురం.
౩ ఖాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ రామసింగుగారు - నెల్లుట్ల.
౫ ఇనిగెల వెంకటధర్మారెడ్డి సర్దేశముఖుగారు - ఆత్మకూరు.
౬ తంగెడ నరసింహరావుగారు, కరణం, మోర్జంపాడు.

పోషకులు.

౧ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహాదరు జమీందారుగారు-నూజవీడు.
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకోండూరు
౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు
౪ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౫ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౬ రంగాచార్యులుగారు, ముక్తారు, దేశముఖు, మసీదుపల్లె.
౭ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౮ రామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౯ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౦ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౧౧ పిఠాపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౨ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, దుగ్గందూరు.
౧౩ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, ఆరుమూరు.
౧౪ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౫ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం.
౧౬ రాజా కందుకూరు సూర్యప్రకాశరావు బహద్దరు, జమీందారుగారు-దేవిడి.
౧౭ సాకుంట శివజీరావు దేశముఖ్ గారు, జగితాల.
౧౮ కురికాల వెంకటేశ్వరరావుగారు. పరకాల.
౧౯ సుండ చినవెంకయ్యగారు, దండమూడి.

సహాయులు

౧ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ శివజీరావు దేశముఖుగారు, నల్లపల్లి
౩ బీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు, రాయగిరి
౪ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, షాపురం.
౬ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౭ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౮ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

అభినవ సరస్వతి

సంపుటము	జానపాడు	సంచిక
౨౧	శుక్ల సం॥ పుష్యమాసము	౧౦

అఖిలభారత సనాతనధర్మ మహాసభ

చెన్నపురి

[కార్తిక బ. చతుర్దశి, అమావాస్య, మార్గశిర శు. పాడ్యమి].

ఈసభ పైతిథులందు వంగదేశీయులగు బాబూ శ్యామసుందర చక్రవర్తిగారి యధ్యక్షతక్రిందఁ జెన్నపురి వాల్టాక్సురోడ్డునందుఁగల వాల్టాక్సు నాటకశాలయందు సమావేశమగునట్లు ప్రకటింపఁబడినది. సభాప్రారంభమునకుఁ దొలినాఁడే యస్నాము వంగరాష్ట్ర ప్రతినిధులతోను, సనాతన ధర్మపండిత పరిషదధ్యక్షులగు కాశీ కృష్ణాచార్యులుగారితోను బలుగురాంధ్రప్రతినిధులతోను గలిసి యధ్యక్షు లుదయము 7 గంటలకుఁగలకత్తా మెయిలునుండి దిగిరి. వారి నెదుర్కొని తోడి తెచ్చుటకుఁగాను జెన్నపురిలోని పలువురు సనాతన ధర్మపరాయణులగు బ్రాహ్మణులు వైశ్యులు శూద్రులుఁ బండితులు, నుద్యోగస్థులుఁ బిన్నలుఁబెద్దలు నుత్సాహముతో మంగళ వాద్యములతో సెంట్రలు స్టేషను కడకేగి యధ్యక్షులు రైలుదిగుటతోడనే వారిని మోటారులో నెక్కించుకొని యుత్సవముతో వాల్టాక్సు రోడ్డుమీఁదు గాఁబోయి గోవిందప్పనాయుని వీథిలోఁ బరమానందదాసు ఛోటాదాసు సత్రమునం దధ్యక్షులను బ్రవేశపెట్టి యట్టివారికి సత్కారము నర్చి తక్కిన ప్రతినిధులను గూడ వేఱువేఱు సత్రములందు విడియఁ జేసిరి. సాయంకాలము టి. ఆర్. రామచంద్రయ్యరు గారిచేఁ డ్రిప్లికేను గంగయికొండ మండపముకడ హనుమద్ధ్వజము జాతీయ పతాకముగఁ బ్రతిష్ఠింపఁబడెను.

మఱునాఁటి యుదయము వాల్టాక్సు నాటకశాలయందుఁ బుణ్యాహవాచనమును జండీ యాగమును గావింపఁబడియె. సాయంకాలము సుమారు 2 గంటలకు సభాప్రారంభ మయ్యెను.

సభ ప్రారంభింపఁబడఁబోవునప్పుడు కొందఱు రౌడీలు కాంగ్రెసువారి దుష్ప్రేరేపణముచేఁ గోబోలుఁ బ్రేక్షకుల టిక్కెట్లుగొని సుమారు 200 మంది దౌర్జన్యముచే లోనఁ బ్రవేశించి గాంధిమహాత్మునకు జై యన తా మఱచుటయేగాక సభికులనుగూడ నట్లే యఱవవలసినదని కోరి యల్లరి చేయసాగిరి. అందుపై సభికులకుఁ జాలవఱకాగ్రహము కలుగుటయు రౌడీలను సభనుండి వెడలించవలెనని కల్లోలము కలిగెను. ఇంతలో నధ్యక్షులు లేచి తమ సహజధీరగంభీరవాక్కులచే సభికులను శాంతపఱచిరి. రౌడీలును సిగ్గువడి సద్దుకొనిరి.

అంతట సభ్యుల కరతాళధ్వనిసూచితహర్షోత్కర్ష దీపితులై యధ్యక్షులు లేచి తమ మృదుమధుర వాగ్ధోరణితో నచ్చొత్తింపఁబడిన తమ యుపన్యాసమును జదువుచు మూఁడుగంటల కాలము సభ్యులఁ బరమానందాబ్ధి నోలలాడించిరి. నాఁటి కంతటితో సభ చాలింపఁబడియె. ప్రతినిధులు తమ తమ విడుదులకుఁబోయిరి.

రెండవరోజుదయమున మరల సభ సమావేశ మయ్యెను. అధ్యక్షుల రాకకుఁ గించిదాలస్యమగుటచేఁ బండితులు కొందఱు రజస్వలావివాహదూష్యతనుగూర్చి యుపన్యసించిరి. అందు ముఖ్యులు మల్లాది రామకృష్ణ విద్వచ్చయనులుగారు రాజేశ్వరశాస్త్రిగారు పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు మొదలగువారు. అధ్యక్షులంతలో విచ్చేసినందునఁ దీర్మానముల ప్రారంభమయ్యెను. మొట్టమొదట సనాతనధర్మరక్షణమునకై తమ జీవితసర్వస్వముల నర్పించి కీర్తిశేషులైన దర్భాంగామహారాజా, కాసింబజారు మహారాజా నేపాలు ప్రధానమంత్రిగార్ల మరణమునకై సానుభూతి తీర్మానము గావింపఁబడియె. ఆటుపై వి. వి శ్రీనివాసయ్యంగా రీక్రిందితీర్మాన ముపపాదించిరి.

—♦ శారదా శాసనఖండనము. ♦—

"శారదాగారుపపాదించిన బాలికా వివాహనిరోధ శాసనము ప్రభుత్వమువారి మతతాటస్థ్యవాగ్దానమునకు భిన్నమైనందున రజస్వలావివాహము మహాపాతకమని విశ్వసించెడి హిందువులపై నీ శాసనము రజస్వలా వివాహములను నిర్బంధముగా విధించుచు నిరంకుశమగు నిరోధమును గలిగించుచున్నందున సదరు శాసనము నీసభవారు తీవ్రముగా ఖండించుచున్నారు.

మఱియుఁ బై శాసనమును రద్దుచేయించుటకుఁగాను సర్వవిధములను దీర్ఘాందోళనము గావింపవలసినదనియుఁ దుదకు రజస్వలా వివాహము పాతకమని తలంచెడి సంఘముల వారికైనను నీచట్టము వర్తింపకుండఁ జేయవలెననియుఁ గోరుచున్నారు.

పై శాసనము తీర్మానింపఁబడినప్పటికిని బూర్వమువలెనే యరజస్వలా వివాహములే జరుపవలసినదిగాఁ బ్రజలను హెచ్చరించుచున్నారు.

పై శాసనము రద్దుచేయించుటకును మతాచార సాంప్రదాయములందు జోక్యము కలుగఁజేసికొనెడి శాసనములను వేనినైనను నెల్లప్పుడును నిరోధించుటకును వాగ్దానములు గావించినవారినే శాసనసభలకెన్నుకొనవలెనని యీసభవారు కోరుచున్నారు".

తీర్మానము యమ్. కే. ఆచార్యగారు గానాల రామమూర్తి సోమదేవ శర్మ దువ్వూరి సుబ్బమ్మగార్లచే యుక్తియుక్తముగ నుపన్యాస పూర్వకముగ బలపఱుపఁబడిన మీఁదట సభవారందఱుచే నేకగ్రీవముగ నామోదింపఁబడియె.

అటుపై జయంతి రామయ్య పంతులుగారీక్రింది తీర్మానము నుపపాదించిరి. "ఏప్రిల్ 1వ తేదీలోఁగాఁ ద్వరపడి వివాహములను బ్రిటీషిండియాలోఁగాని స్వతంత్రసంస్థానములయందుఁగాని కావించి భీతచేతస్కులమని తెలియఁజేయక సనాతన ధర్మపరులెల్లరును నేప్రియల్ 1వ తేదీ పిమ్మటనే తమ బాలికలకు వివాహముగావించి సనాతనధర్మావలంబులు శారదాచట్టమునకు లోఁబడువారు గారని ప్రపంచమున కంతకును బ్రకటింపవలెనని కోరుచున్నారు".

యు. పి. కృష్ణమాచారిగారు తీర్మానమును బలపఱచుచు నీ తీర్మానమును జగద్గురు శ్రీశంకరాచార్యస్వామివారును గామకోటి పీఠాధిపతులును నాశీర్వదించిరని తెలిపిరి. పిదపఁ దీర్మాన మామో దింపఁబడ సభయుఁ జాలింపఁబడియె.

ఆ మధ్యాహ్నము తిరిగి కన్యకాపరమేశ్వరీసత్రమునందుఁ బ్రతి నిధులకుమాత్ర మవకాశముతో విషయనిర్ధారణసభ సమకూర్పఁ బడియె. అందు మొదటఁ దిరుచునాపల్లిలో జరుపఁబడిన తీర్మానము లను టి. ఆర్. రామచంద్రయ్యరుగారు చదివి వినిపింప మొదలుపెట్టిరి. వానిలో దినపత్రికయొక్క విధానమునుగుఱించిన తీర్మానముఁ జరుపు నప్పు డది తిరుచునాపల్లి తీర్మానమనుమాట మఱచిపోయి యస్.సత్య మూర్తిగా రందులోనుండి కాంగ్రెసనుమాటను దీసివేసి మతవిషయ ములోఁ దాటస్థ్యమునకుఁ బ్రమాణముచేయని మేహతాను వారితోను సంబంధముండఁగూడదను సవరణ పెట్టిరి. ఈసవరణ యు. పి. కృష్ణమా చారి యన్. యల్. ద్వారై గార్లచే నెదిరింపఁబడినను యమ్. కె. ఆచార్య సుబ్రహ్మణ్యయ్యరు వి. వి. శ్రీనివాసయ్యంగారు కాళీచరణ సేను జయంతి రామయ్య, ప్రిభల లక్ష్మీనరసింహముపంతులుగారు మొదలగువారిచేఁ బ్రబోధింపఁబడినమీఁదట సభవారందఱిచే సవర ణతోఁ దీర్మాన మామోదింపఁబడియె. అంతటఁ గ్రోధావేశపర వశులై యు. పి. కృష్ణమాచార్యులుగారు తమ కార్యదర్శిపదవికి రాజీ నామా దాఖలుచేసి కొంతమందిసభ్యులతో లేచిపోయిరి. సభ్యులు విచారించిరి. పిమ్మట రామచంద్రయ్యరుగారు సదరు తీర్మానముగాని సవరణగాని యీసభ కెట్టిసంబంధముఁగలది గాదనియు నయ్యది తిరుచునాపల్లిలో జరిగినదనియుఁ బ్రకటించిరి. అటుపై యు. పి. కృష్ణమాచార్యులుగారు సంతసముతో మరలివచ్చి తమరాజీనామా యుపసంహరించుకొంటిమని ప్రకటించిరి. తదుపరి గారుబిల్లుపై నీక్రిం దితీర్మానము శ్రీయుత నరేంద్రనాథసేనుగారిచే నుపపాదించి గంభీరో పన్యాసము చేయఁబడియె.

" డాక్టరు గౌరుగారి యంతర్వర్ణవివాహపుబిల్లునావశ్యకము గావునను బవిత్రమైనట్టి గార్హాస్థ్యధర్మమునకును గృహస్థాశ్రమరహస్యజీవితమునకును భంగకరమగునట్టి యపినీతికరములగు నుద్దేశములను బ్రేరేపించునది గావునను నట్టిబిల్లు కేవల మనవసరమని తలంచుచు నీసభవారు తీవ్రముగా ఖండించుచున్నారు. మఱియు, గర్భాధానవయోనిర్ణయవిచారణ సంఘమునందలి సభ్యులలోఁ బెక్కండ్రంతకుముందే సాంఘసంస్కరణభావములకు బద్ధులైయుండినందునను బ్రజలందఱియొక్క యభిప్రాయములను దెలిసికొనుటకుఁ బ్రజలధనముపై నియమింపఁబడినప్పటికిని దమ విచారణసమయమునఁ దమ యభిప్రాయముల కనుకూలమగు బ్రచారముగావించి, పాక్షికమగు సాక్ష్యమును సేకరించి పాక్షికమగు నివేదికను బ్రచురించి నందువలనను దానికెట్టివిలువగాని లేదని తలంచుచున్నారు.

(బి) సదరుసంఘము వైవాహిక శాసనమును దీర్మానింపఁజేయుటకుఁగాను దమ కధికారములేనట్టి వైవాహికవయోనిర్ణయ విషయముపైఁ దమ దృష్టినంతను గేంద్రీకరింపఁజేసి ప్రభుత్వమును శాసనసంస్థలను దప్పుత్రోవలఁద్రోసి ప్రజలకు మహోపకారము కావించెనని తలంచుచున్నారు". ఈతీర్మానము గోపురామచంద్రరావుగారిచే నామోదింపఁబడి సభవారందఱి యంగీకారముఁబడసెను. సభ కాలాతీతమైనందున నాఁటికిఁజాలింపఁబడియె.

మూఁడవదినమున సభ తిరిగి సమావేశమై యీక్రిందితీర్మానములను గావించెను. అందు మొదలు బెంగుళూరు నాగరత్నమమ్మాళ్ గారీతీర్మానము బ్రతిపాదించిరి

"మద్రాసులోజరిగిన స్త్రీలసభయామోదించిన వివాహవిచ్ఛేదపుఁదీర్మానము హిందూజాతి కన్వయించునెడల శాస్త్రోక్తములైన యుత్కృష్ట పాతివ్రత్యధర్మములకు విరుద్ధముగాన దాని నీసభవారు ఖండించుచున్నారు" ఈతీర్మానమును సభవారైకకంఠ్యముగ నంగీకరించిరి.

అంతట యన్. సుబ్రహ్మణ్యయ్యరుగారీదిగువతీర్మానము బ్రతిపాదించిరి."ఘనతవహించిన రాజప్రతినిధికడకురాయబారులఁబంపి

శారదా శాసనమును రద్దుచేయించుటకుఁగాని, యరజస్వలా వివాహమేజాతులందువిధిగా శాస్త్రములందుఁజెప్పఁబడినదో యాజాతులనైనఁ దప్పింపఁజేయు నట్లుకాని రాజప్రతినిధిగారిని గోరుటకీసభవారు దీర్మానించుచున్నారు." తీర్మాన మామోదింపఁబడెను.

రాజబహద్దరు జి. కృష్ణమాచార్యులుగారీ క్రిందితీర్మానము ప్రతిపాదించిరి. "హిందూజాతిలో నెక్కువసంఖ్యలవారు తమ మతమునందును సాంప్రదాయసిద్ధములైన శాస్త్రములందును నాచారములందును గట్టినమ్మకము గలవారగుటచే వారి యభిప్రాయములు తమ మతధర్మములందు విశ్వాసముగాని సహానముగాని లేని రాజకీయనాయకులవలన సరిగాఁబ్రకటింపఁబడఁజాలవనియు నందుచే రాఁబోవు రౌండు టేబిల్ సమావేశమునందు సనాతనహిందూజాతికి సరియైన ప్రాతినిధ్య మీయవలెననియుఁ, బ్రభుత్వమువారి నీసభవారు గోరుచున్నారు. జయంతి రామయ్యపంతులుగారిచే నామోదింపఁబడి తీర్మానము సభవారిచే నంగీకృతమయ్యెను.

యమ్. కె. ఆచార్యగారీతీర్మానముపపాదించిరి. "జాతీయమహాసభ యనేక మతములకుఁ జెందిన పలువురు సభ్యులతోఁ గూడినదగుటచే నది కేవలము రాజకీయవిషయిక సభగామాత్ర ముండఁదగినది. అందుచే నొకసంఘమునకుఁగాని యొకమతమునకుఁగాని సంబంధించిన యెట్టితీర్మానమును జేయుటకుఁ గాంగ్రెసునకుఁగాని దానికార్యనిర్వాహకసభకుఁగాని యెంతమాత్రమును హక్కులేదు. ఆకారణముచే శారదా శాసనమును బలపఱచుచు డిల్లీలోఁ గాంగ్రెసువర్కింగు కమిటీవారుచేసిన తీర్మానము నీసభవారు గర్హించుచున్నారు. మఱియు నెహ్రూకమిటీవారి రిపోర్టునందలి మత సాంఘికములకు సంబంధించిన సంఘసంస్కరణములని చెప్పఁబడు భాగములను వయస్సువచ్చిన యందఱిప్రాతినిధ్యపుహక్కు కొఱకుఁజేసిన యాశయము నీసభవారు నిరసించుచున్నారు. మఱియు లాహోరుకాంగ్రెసువారన్నిసంఘములయొక్క మతసాంఘికాచారములను రక్షింతుమని ప్రకటింపవలెనని యీసభవారు కోరుచున్నారు."

గానాల రామమూర్తిగారును ద్రావిడ లక్ష్మణశాస్త్రిగారును నీతీర్మానమును బలపఱిచినమీఁదట సభవారిచే నంగీకరింపఁబడియె. అంతట వేదిక్ వరల్డ్ పత్రికాధిపతులగు కె. వి. సుబ్బనామాత్యులుగా రీతీర్మాన మువపాదించి సభ్యుల యామోదమును బడసిరి.

ఈ కలియుగమున సంఘశక్తి ప్రతివిషయమున నవసరమైనం దునఁబండితులను లౌకికులను దగినవిధమున శాసనసభలఁ గాంగ్రెసు సభ్యులుఁజేయుచున్న విపరీత కార్యక్రమమును బ్రతిఘటించి ధర్మరక్షణ స్వాతంత్ర్యమును దిరిగి సంపాదించుటకు సిద్ధముచేయవలెనని యీసభవారు జగద్గురు పీఠములవారిని బ్రార్థించుచున్నారు.

తరువాత నీక్రింది తీర్మానములు సభవారిచే నేకగ్రీవముగ నామోదింపఁబడినవి:—

[ఎ] మన మతసాంఘికాచారములను నశింపఁజేయుట కన్నిచోట్ల గొప్ప ప్రయత్నములు జరుగుచుండుటచే వానినరికట్టుటకై దేశమంతటను గొప్ప యేర్పాట్లు చేయుట యవసరమైనందునఁ జెన్నపురి రాష్ట్రీయ వర్ణాశ్రమ ధర్మ సభవారిచే మార్చి నెలలో జరుపఁబడిన సభ రాష్ట్రీయ సభగానుండి యిపుడు జరుగుచున్న యఖిల భారత సనాతన ధర్మసభకు శాఖగానుండవలెననియు

[బి] బెజవాడలో స్థాపింపఁబడిన ఆంధ్రదేశవర్ణాశ్రమ ధర్మసభ యీ చెన్నపురిరాష్ట్రీయ వర్ణాశ్రమ ధర్మసభ కాంధ్రశాఖగా నుండవలెననియు

[సి] తిరుచునాపల్లియందు దరవజిల్లాలచే జరుపఁబడిన హిందూ ధర్మసభ పై రాష్ట్రీయ సభకు ద్రావిడశాఖగా నుండవలయుననియు

[డి] దేశమునందంతటను గ్రామసభలును జిల్లా సభలును స్థాపింపఁబడి యాయా రాష్ట్రీయసభలకుఁ జేరియుండవలెననియు

దేశమందలి యువకులందఱిని శతృవర్గమువారు లోఁబఱచుకొని మనశాస్త్రములకు విరుద్ధములగు మార్గములందుఁ బ్రవర్తింపఁ జేయుచుండుటచే భావికాలమున విద్యాభ్యాసమొనర్చవలసిన యువకు

లను కేవలము సనాతన ధర్మమార్గమున వర్తింపఁజేయుటకు సనాతన ధర్మసంస్థ లన్ని ముఖ్యస్థలములందును నెలకొల్పఁబడవలెననియు

ఈ సభయొక్క విషయనిర్ణయసభ్యులను జేర్చి యొక కార్యనిర్వాహక సభ నేర్పాటుసేసి యఖిల భారత సనాతనధర్మసభ నొక దాని నెలకొల్పి దానిని దగిన మార్గమున సదరు కార్యనిర్వాహక సభవారు నడిపింపవలెననియు నీ సభవారు తీర్మానించుచున్నారు.

' సనాతన ధర్మరక్షణమునకై సనాతన ధర్మపరాయణులందఱును దైవసాహాయ్యమును వ్యష్టిరూపమునను సమష్టి రూపమునను సంపాదింపవలెనని యీ సభ వారు హెచ్చరించుచున్నారు.

వరశుల్క కన్యాశుల్కము లశాస్త్రీయములును సామాన్య గృహస్థులకుఁ గష్టదాయకములును నగుటచే వానిని గర్హించుచు నవి తొలఁగింపఁ బడవలెనని యీ సభవారు తీర్మానించుచున్నారు.

రాజ బహదరు జి. కృష్ణమాచార్యులుగా రీతీర్మానమును బ్రతిపాదించిరి. అవిచారపూర్వక దేవాలయప్రవేశము దేవతా సాన్నిధ్యమును దొలఁగించును గావున నట్టి యశాస్త్రీయ ప్రయత్నమును సర్వవిధములఁ బ్రతిఘటింపవలెనని యీ సభవారు సనాతన ధర్మ పరాయణులను గోరుచున్నారు. అవిచార పూర్వక చండాలాస్పృశ్యతా నివారణము నీసభ వారు దృఢముగా నిరసించుచున్నారు.

గోపు రామచంద్రరావుగారు పైతీర్మానమును బలపఱచిరి. ఈవిషయమునే బలపఱచుచుఁ గాశీపండిత లక్ష్మణశాస్త్రిగారును యన్. శ్రీనివాసాచార్యులుగారును నుపన్యసించిరి. తీర్మాన మేకగ్రీవముగ నామోదింపఁబడియెను.

మన్నార్గుడి మునిసిపల్ చైర్మన్ గారగు టి. సి. గురుస్వామయ్యరుగా రీక్రింది తీర్మాన ముపపాదించిరి. "అన్ని సంఘముల యొక్కయు మతసాంఘికాచారములను సంరక్షించుటకును నట్టివిషయములందు (ప్రభుత్వము వారుగాని శాసనసభలుగాని జోక్యము కలిగించు కొనకుండునట్లు చేయుటకును రాష్ట్రమునం దన్ని యెడలను నింగ్లీషు

నందును దేశభాషలందును వార్తాపత్రికలు ప్రకటించుటకుఁదగిన వ్యాపారసంఘములను నెలకొలుపవలెననియును నట్టి సంఘములకు సనాతనధర్మపరాయణు లందఱును దగినసహాయ మొసర్పవలెననియు నీసభవారు కోరుచున్నారు."

పై తీర్మానముల నాచరణమునందుఁ బెట్టుట కఖిలభారతసనాతన ధర్మసంఘమొకదానిని స్థాపించి దానికి బాబూశ్యామసుందర చక్రవర్తి గారి నధ్యక్షులుగ నియమింపవలెనని తీర్మానింపఁబడినది.

సనాతన ధర్మపరాయణుల యాశయములను కొనసాగించుటకు మఠాధిపతులకడకొక రాయబారమంపి వారినిగాని వారి ప్రతినిధులను గాని లౌకికులతోఁ గలసి రెండుతెగలు సమావేశపు టేర్పాటుచేయ వలసినదని తీర్మానింపఁబడినది.

శారదాశాసనమును రద్దుచేయించుటకుఁ దగిన దృఢమగు ప్రచారమును రాష్ట్రము లన్నిటి యందును గావించుటకు నొక్కొక్క సంఘము మేర్పాటు చేయవలెనని యీ సభవారు సిఫారసు చేయు చున్నారు.

అధ్యక్షులు తమ యుపన్యాసాంతమున నీ తీర్మానముల నాచర ణాలోఁ బెట్టుటకుఁ దగిన ధనసహాయము కొఱకును మనుష్యుల సహా యముకొఱకును సభవారిని బ్రార్థించిరి.

రాజా బహద్దరు జి. కృష్ణమాచార్యులుగా రధ్యక్షులకు వంద నము లర్పించుచు సభ జయప్రదముగా జరిగినదని ప్రకటించిరి. అధ్య క్షుల నిశ్చల దేశభక్తిని నిష్కల్మష చిత్తతను సనాతనధర్మ పరాయణ త్వమును బ్రశంసించిరి. అంతట నధ్యక్షులను స్తుతించుచుఁ గొన్ని పద్యములు చదువుటతో సభ పరిసమాప్తి నొందెను.

బాల్యవివాహనిషేధపుఁజట్టమునకు సవరణరూపమున నొక బిల్లు నసెంబ్లీలోఁ బ్రతిపాదింపఁదలంచి యం. కే. ఆచార్యాగారు గవర్నరుజనరలుగారి యనుమతికై పంపిరి.

అసెంబ్లీ కార్యదర్శికిఁ గూడ నొక ప్రతినంపిరి. భారతదేశము నందుఁగల వివిధసంఘములలోను గర్భాధానమునకుఁ బూర్వము

బాలికలకు జరుగుపరిధానము వివాహముమున్నగు మతసంబంధములగు విధులను శాస్త్రయుక్తమగునట్లును శిష్టాచారములౌనట్లును నిర్ణయించుట కీబి ల్లుద్దేశింపఁబడినది.

మైమెన్సింగు డక్కా పౌరులగు 3811 మంది హిందువులును మహమ్మదీయులును బల్లియాడి జమీందారగు ఖా. బ. కే. ఏ. సిద్దిక్ గారి నాయకత్వమున శారదా శాసనము నతిక్రమించుటకు నిశ్చయించుచుఁ దమ సంతకములతో నొక ప్రమాణపత్రమును వైస్రాయిగారి ప్రైవేటు కార్యదర్శికిని బెంగాలు గవర్నరుగారి ప్రైవేటు కార్యదర్శికిని బంపియున్నారు.

బొంబాయిని నిషుధ్ధ హర్తాలు జయప్రదముగ సాగెను. నాఁడు బజారులలో మాంసవిక్రయముకూడ నిలిపివేసి ప్రజలు శారదాశాసనముపైఁగల విముఖతను వెల్లడించిరి. ఢిల్లీలో మహమ్మదీయప్రముఖులీశాసనము నమలునఁ బెట్టఁగూడదని యిండియాస్టేట్ సెక్రెటరీగారిపై దావా దాఖలుగావింపఁ బోవుచున్నారు. మౌలానా మహమ్మదాలీ గారు కాన్పూరున మహమ్మదీయులలోఁ బ్రముఖుల నాహ్వానించి మఱొక గొప్పసభగావింపఁ బ్రయత్నించుచున్నారు. హిందువులలో సనాతనధర్మపరాయణు లనేకులు శాసనమును ధిక్కరింప సంసిద్ధులగుచున్నారు. కొంతయాందోళనము సాగించినచో శాసనము రద్దగుననియే యనేకులు తలఁచుచున్నారు.

— { పై సభ కధ్యక్షులగు
శ్యామసుందరచక్రవర్తిగారి
ప్రారంభోపన్యాసము. } —

[ఆంగ్లోపన్యాస సంగ్రహము]

మన దేశ మిప్పుడు గతిదప్పి యున్నది. నీటిలోనుండి యొడ్డునఁ బడిన చేపవలెఁ దెన్నుగానక తన్నుకొనుచున్నది. మన ప్రభుత్వము మనకు లేదు. మన బ్రతుకు తెరువులే మన కనిశ్చయముగా నున్నవి. మనమందఱము హిందువులమనియు హిందూమతస్థులమనియుఁ బ్రాఁకు

లాడుచున్నాము. కాని యిదంతయుఁ గేవలము పూతమెఱుఁగువలె నున్నది. మన సనాతనధర్మములను దిరిగి మనము శిరసావహించి యనుష్ఠించినఁగాని మనకు స్థిరత్వ మేర్పడదు.

ఎప్పటికప్పుడు సాంఘికధర్మములను గూర్చికాని పారమార్థిక ధర్మములను గూర్చికాని తర్కవాదములు చేయుచుఁ గ్రొత్తసిద్ధాంతములను గల్పనచేయుచు నూతన సాంప్రదాయములను బరిశుద్ధమాచరణలోఁ బెట్టుచు నిత్యసంశయములతో నిత్యపరిశోధనలతోఁ గాలముపుచ్చుట సనాతనధర్మము కాదు.

జీవితధర్మములే మనకు మతధర్మములు. వేదములలో నీజీవిత ధర్మము లన్నియు స్థిరాక్షరములుగా శాసింపఁబడియున్నవి. ఈవేదముల యాదేశముల ననుసరించుటయే సనాతన ధర్మానుష్ఠానము. కనుక వేదములయందుఁ బరిపూర్ణవిశ్వాస మవసరమైయున్నది. వేదధర్మములు సహేతుకములగునా కాదా యని వాదింపవలసిన యవసరము సనాతన ధర్మగాముల కవసరము లేదు. వేదములో నిరూపింపఁబడినవి నిర్దుష్టములు. అందులకు శంకింపఁబని లేదు.

ఒకమనుస్మృతిని బరిశీలించినఁ జాలును. మనుస్మృతి వేదధర్మములనే ప్రమాణముగా గ్రహించి ధర్మము ననుశాసించెను. మనుస్మృతిలో సూచింపఁబడని సాంఘికధర్మముగాని జీవితధర్మముగాని మన కూహించుట కశక్యము. అదియొక విజ్ఞానసర్వస్వమని చెప్పఁదగును. మనువు విధించిన ధర్మములు శిరసావహించి యనుష్ఠించినచో మానవలోకము భూతల స్వర్గము కాకుండునా !

కాని నేడీశారదా శాసన మొకటివచ్చి తిరిగిమనకు మన సనాతన ధర్మప్రాశస్త్యమును జ్ఞాపకము చేయుచున్నది.

మన సనాతన ధర్మముప్రకారము లౌకిక ప్రపంచమనియుఁ బారమార్థిక ప్రపంచమనియు రెండు విభాగము లెప్పుడును లేవు. మనయొక్క ప్రతిజీవితధర్మమునందును నాత్మోపలబ్ధి కనుకూలమైన విధు లేర్పఱుపఁబడినవి ఆత్మశ్రేయమే సంఘశ్రేయము సంఘశ్రేయమే ఆత్మశ్రేయము, గనుక సాంఘికధర్మములనియు నాధ్యాత్మికధర్మము

లనియు రెండుగా విభాగింపఁబడలేదు. మనుస్మృతిలో శాసింపఁబడిన సూత్రముల ననుసరించి భూపాలుఁడు పరిపాలనము చేయునెడల దేశము సుభిక్షమై సంఘము సకలసౌభాగ్యములలో నోలలాడును. కాని వేదప్రామాణ్యమే యంతరించినపిదప మనుస్మృతి ధర్మములెట్లమలులోనికి రాఁగలవు ?

కాని శాశ్వతమగు సనాతన ధర్మములు వేదచోదితమైన సృష్టి నియమములుఁ దృణీకరింపఁబడినవి. సంఘ మనేకాపభ్రంశములకుఁ బాలైనది. ఇందులకుఁ గారణము సనాతన ధర్మాధికారమని గ్రహింపక చేసినతప్పును దిద్దుటకై వేఱొక క్రొత్తతప్పును జేయుచున్నాము. చెదలుపట్టినదానికిఁ దారుపూసినట్లగుచున్నది.

సనాతనధర్మములు నిస్సారములని త్రోసివేయుచుఁ జిత్త సంస్కారశూన్యుఁడై తన యల్పబుద్ధికిఁ దోఁచిన క్రొత్తశాసనముల నాధునికధర్మకర్త శాసించుచున్నాఁడు. మనువు విధించిన వివాహవిధులను గాలితోఁ దన్నివేయుచు శారదాశాసనముల నాహ్వానించుచున్నాఁడు. ఇప్పుడు సంఘములోనున్న యరిష్టములన్నియు సనాతన ధర్మములయొక్క లోపములని భావించి తనయొక్క యహంభావము వల్ల స్వకపోలకల్పిత ధర్మములను విధించుచున్నాఁడు.

శాశ్వతమైన సృష్టినియమములకు మార్పులేదు. అట్టి శాశ్వత ధర్మముల ననుసరించియే సంఘసాంప్రదాయములకుఁ బునాదులు త్రొల్లి వేయఁబడియుండెను. కాని యాధునికసంఘసంస్కర్త మనలను జలనములేని యచేతనములని పిలుచుచున్నాఁడు. కాని భగవంతుఁడే యచంచలుఁడు. వస్తువుల రూపములును దేశములయొక్క చరిత్రలును వేర్వేఱురీతులుగా మాఱుచుండవచ్చును. కాని మానవుని యాత్మోపలబ్ధికిని నాత్మవికాసమునకును నవసరమైన జీవితధర్మములు సదాయొక్క రీతిగనే యుండఁగలవు. ఆధునికుఁడు స్థిరమైన జీవిత సూత్రములను సిద్ధాంతములను ననుసరించుటలేదు. నేఁడు స్త్రీస్వాతంత్ర్యమే పరమావధియని వాదించును. రేపు సాంఘిక సమత్వము (కమ్యూనిజము) సాంఘికాదర్శమని భావించును. కాని యివి యమలులోనికి వచ్చిన

తోడనే విపరీత పరిస్థితులు పుట్టుచున్నవి. ఒకానొక స్త్రీస్వాతంత్ర్య వాది భవిష్యత్పరిస్థితుల నిట్లు సూచించెను:— వేయిమంది స్త్రీలకు 5 గురు మగవాండ్రు దేశములో నున్నఁజాలుననెడి ప్రమాణమే మున్ముందు సిద్ధాంతము కాఁగలదు. స్త్రీలు సర్వస్వతంత్రలై పురుషులతోఁ దమకుఁ బని లేదని భావింపవచ్చును. కనుకఁ బురుషులు కొంతవయస్సు మీదిరినతర్వాతఁ బనికిరారనియు లేదా యౌవనములోఁ బురుషులు తమయౌవనమును సాఫల్యము చేసియుండక పోయినను నియమిత సంఖ్యకంటె నెక్కుడుగానున్న పురుషులను దుదముట్టింపవలసినదిగా నొక శాసనముకూడ నమలులోనికి రాఁగలదేమో. ”

ఈ మహానుభావుఁడు వచించిన ప్రవచనము కొంతవఱకు ఋజువగుచునే యున్నది. స్విట్జర్లాండు దేశములో (ఇది ప్రజాస్వాతంత్ర్యమున కాదర్శప్రాయమైన దేశము సుఁడీ!) పురుషులయొక్క పుంస్త్వముతోఁ బని లేకపోవుటవల్ల వైద్యచికిత్సల వల్లఁ బురుషుల వీర్యమందలి సంతానోత్పాదకశక్తి నాశనము చేయఁబడుచున్నది. పురుషులే యట్టి చికిత్సలను బొందవలసినవారగుచున్నారు. ఇట్టి పద్ధతి యప్పుడే యమలులోనికివచ్చినది.

శారదా శాసన మవశ్యానుసరణీయమని సిఫారసు చేసిన విచారణ సంఘ సభ్యులలోఁ గొందఱికట్టి విపరీతపరిస్థితులు మన దేశములోఁ గూడఁ దలయెత్త వలెనని తమ యంతరంగములలోఁ గలదేమో ?

కాని యీ ప్రసక్తి మనకు వద్దు. అయితే నీతికిని నాత్మపరిపూర్ణత్వమునకును మార్గముఁ జూపెడి జీవితధర్మములు శాశ్వతములై యచంచలములై యుండునేకాని యుగమున కొకరీతిగా సాంఘిక సాంప్రదాయములను గల్పింప వీలు లేదు.

ఎప్పటికప్పుడు క్రొత్తపద్ధతులతోడను గ్రొత్త విలాసములతోడను క్రొత్తవింతలతోడను గాలము గడుపవలెననుట మంచిలక్షణము కాదు. ఆత్మశాంతి విహీనుఁడే యట్టి కోరికలు కోరుచుండును. అది వాపోవనియునికి యనఁబడును. స్థిరచిత్తము లేనివాఁ డెప్పటికప్పుడు

క్రొత్తవింతలను గోరుచుండును. ఇది మనోదౌర్బల్యము. సంఘములోఁ బ్రవేశించిన చంచల స్వభావమనెడి జాడ్యలక్షణము.

సూర్యచంద్రాదులు స్థిరముగా యుగాంతరములనుండియుఁ దమ విధులను నిర్వర్తించుచున్నారు. వచ్చిన ఋతులే మరల వచ్చుచున్నవి ఎన్నిమాఱులో వచ్చిన వసంత ఋతువే తిరిగివచ్చుచున్నది, పండినపంటలే తిరిగిపండుచున్నవి. ఇట్టి శాశ్వతమైన యచంచలమైన కాలమానమును జూచి మనమేల విసువుఁజెందరాదు? విసువుఁజెందినచో మన మభాగ్యులమే. కాలమానము సరిగా స్థిరస్థాయిగ నడుచుచుండినవే మనకుఁబంటలు పండును. దినుటకుఁ గూడు లభించును. కనుకఁ బండుగనాఁడుకూడఁ బ్రాఁతమగఁడేనాయని నిరసించుటవల్లను క్రొత్త విలాసములకును క్రొత్తరుచులకును బుద్ధిని బోనిచ్చుచుఁ జపలత్వమే మంచిదనియు నది పురోభివృద్ధి యనియు మనము ప్రోత్సహించెడిచో మనసంఘ మధోగతి పాలగును. శాశ్వతమైన ధర్మమునే మనము సర్వదా యనుసరింపవలెను. మన విశ్వాసము మన ప్రేమానురాగములు నచంచలములై యుండవలెను. ఇదియే మానవకల్యాణమార్గము. ఇదియే సనాతనధర్మముయొక్క మూలసూత్రము. భూత సనాతన ధర్మములు, యుగములఁబట్టి మాఱినవికావు. వర్తమాన భవిష్యత్తులందును నొకటే రీతిగా సత్య సమన్వితములై యున్నవి.

అట్టి సనాతనధర్మములను దామనుష్ఠించి యితరుల ననుష్ఠింపఁ జేయుటకు బ్రాహ్మణులు ధర్మాధికారులుగా నియమింపఁబడియుండిరి. తిరిగి యాబ్రాహ్మణుల ధర్మాధికారము రావలసియున్నది.

బ్రాహ్మణులందఱును నిజమయిన సనాతన ధర్మానుష్ఠాన పరులు కావలసియున్నది. తమ యచంచల ధర్మవిశ్వాసమును సంఘమంతట వ్యాపింపఁజేయవలసి యున్నది. కాఁబట్టి సక్రమమయిన బ్రాహ్మణనాయకవర్గము ముందుగా నేర్పడవలసియున్నది. సనాతన ధర్మ ప్రతిష్ఠాపన వారివలన జరుగవలసియున్నది, ఇదిజరిగిన పిమ్మట నన్ని సాంఘికసమస్యలును జక్కఁబడును. అస్పృశ్యు లుద్ధరింపఁబడుదురు. కాని విప్రకోటియొక్క విశుద్ధత్వమునకై ప్రయత్నముచేయక

అస్పృశ్యులకు దేవాలయములలోని కనుజ్ఞయొసంగవలెనని యాందో ళన చేయుట వెట్టిపని. విప్రసంఘము సనాతనధర్మజ్ఞాన వికాసము పొందువఱకును మిగిలిన సాంఘికసమస్యల కన్నిటికిని వాయిదా వేసి యుంచవచ్చును.

ఆధునికయుగమందుఁ బ్రతివిషయమును సులభోపాయముతోఁ జక్కఁజేయవలెనఁట. ఓపిక వహించి శాశ్వతమైన పనిచేయుట నవనాగరకపద్ధతి కాదు. సంఘమును బునాదులనుండియు బాగుచేయుటకుఁ బూనువారు లేరు. ఎప్పటికప్పు డెక్కడికక్కడ మరమ్మతుచేసి సంఘములోఁ బుట్టిన వైపరీత్యములను నరిష్టములను దొలఁగింపఁజూచుచున్నారు. మూలకారణము గుర్తెఱింగి మందువేయుట వీరిపద్ధతి కాదు. శాశ్వతమైన పనులను నిదానమైన పనులనుజేయుట కలవడిన చిత్తవృత్తి వీరికిలేదు. స్థిరచిత్తము లేకపోవుటకును బుద్ధిచాంచల్యమునకును గారణము కలదు. ఇది ప్రపంచమంతటను వ్యాపించి యున్న దుర్లక్షణము. యంత్రము లమలులోని కేనాఁడు వచ్చినవో, యానాఁడే యీమనోవేదనముగూడఁ గలిగినది. భౌతికశాస్త్ర పరిశోధనాఫలితమైన పెనుభూత మీయంత్రవ్యామోహోన్మాదమే. మొట్టమొదట నావిరియంత్రము కనిపెట్టఁబడినపుడు మానవకోటికి లోకజీవయాత్రయంతయు సకలసౌఖ్యసౌభాగ్యయుతమైనదని లోక ముప్పొంగెను. అరచేతి వైకుంఠ మంతర్ధానమైనది. యంత్రాగారములు వెలసినవి. ధనాధికులు పెట్టుఁబడిదారులు లాభములను దోఁచుకొనిరి. కూలిజనుల కడగండ్లు హెచ్చెను. విరివిగా సిద్ధమైన సరకుల నమ్మ కొనుటకై విదేశములతో సముద్రప్రాంతములపై నధికారముల కొఱకు యుద్ధములు నడచినవి. ప్రజలలో నసంతుష్టి ప్రబలినది.

కాని మనుస్మృతిలో నీయంత్రనిర్మాణములు నిషేధింపఁబడి యుండెను. మహాయంత్ర ప్రతిష్ఠాపన మొకయపచారమని నిషేధింపఁబడెను. అట్టి సాంఘికాపచారములనడంచుటకై ప్రాయశ్చిత్త దండన విధింపఁబడెను. కాఁబట్టి యిట్టి సనాతనధర్మముల విడనాడి పెడత్రోవలఁబట్టినచో సంఘ మధోగతిపాలు గాకమానదు.

వివాహమనియెడి సాంఘిక వ్యవహారములోఁ గూడ మనువు విధించిన నియమములు సనాతనసూత్రముల ననుసరించి యనుశాసింపఁ బడినవి. నిష్కళంకమైన దాంపత్యానురాగము నీచమైన కామేచ్ఛగా మాఱకుండుటకొఱ కెట్టి శిక్షణమును బాలబాలికల కొసంగవలసి యున్నదో కుటుంబికులగువారందఱెఱింగి యున్నారు. గురువుతోఁ గూడ శిష్యుఁడు నియమగరిష్ఠుఁడై నిరతాగ్నిహోత్రపరుఁడగుటకు బాల్యమునందే గురుకులాశ్రమ మెట్లు స్వీకరింపవలసియున్నాఁడో, యదేరీతిగా భార్యగూడఁ దనభర్తతో నిర్మలదాంపత్య ధర్మముల ననుష్ఠించుటకును నిత్యాగ్నిసంస్కారనియమము లలవఱచుకొనుటకును లేతవయస్సుననే సహధర్మచర్యము ననుష్ఠింపవలసియున్నది.

ఋతురోధము మహాదోషమనికూడ మనువు వచించెను. యువతి గర్భవతియగుటకే ఋతుమతియైనదిగదా? అట్టి యువతి సంతానవతికాకుండ ఋతుస్రావము నిష్ఫలముఁ జేయుట సంతాననిరోధముకాదా? సంతాననిరోధము భ్రూణహత్యాపాతకమునకుఁ దుల్యము గాదా? కాఁబట్టి యర్హుండయిన వరుఁడు లభించినప్పుడు బాలిక యొక్క వయస్సువిషయమై కుశంకలు కలిగియుండవలదని గృహయజమానికి మను వాదేశించెను.

సావిత్రి మున్నగు యువతులు రజస్వలలైనపిదపనే వివాహితలైరనియు నా వివాహములే ప్రమాణములనియు సంస్కర్తలు వాదించుచున్నారు. అవి రజస్వలా వివాహములేకాని యాయువతుల వివాహములకుఁ దండ్రు లెట్టి మనోవేదనల పాలైరో గ్రంథ పరిశోధన చేసినఁ దెలియఁగలదు. జనకుఁడు సీతవివాహమునకై పడిన యాతురత రజస్వలలైన బాలికలకు వివాహముచేయకయుంచినచోఁ దండ్రిపొందెడి యావేదన కాళిదాసెట్లు వర్ణించెనో చూడనగును.

కాఁబట్టి రజస్వలయైన స్త్రీయొక్క బీజము వ్యర్థముకాఁగూడదు నిష్ఫలమగుట కెవ్వఁడు సమ్మతింపఁగలఁడు.

తండ్రి చేసిన పెండ్లి దేశారిష్టము !

చిన్నది చేసికొన్న స్వయంవరము దేశసౌభాగ్యము !!

శారదా శాసనమును శ్లాఘించెడి యాధునికుల హేతువాదము చాలవింతగా మాత్రమున్నది. వారాలోచించిన విషయములు కొంత దూరమే పోవును. వారి యాలోచనాధోరణి యిట్లుండును:—

" ఇదిగో యాడపిల్ల - బాగుగానే యున్నది. ఇదుగో మగవాఁడు:— బాగుగానేయున్నాఁడు. పిల్ల తండ్రికోరికప్రకార మీ మగవాఁడాడుపిల్ల వద్దకు వెళ్ళి పాణిగ్రహణము చేసినయెడల నతఁడు తన వివాహమువల్ల బాలెంత మరణములకు శిశుమరణములకు బాల వైధవ్యమునకు స్వరాజ్యసంసిద్ధిప్రతిబంధములకుఁ గారణభూతుఁడగుచున్నాఁడు కనుకనట్టి మగవానిని దిట్టముగా దండింపవలె. కానియిటు చూడుఁడు, ఆడపిల్ల తనంతఁ దాను మగవానివద్దకు వెళ్ళి వానిని వలపించి పెండ్లాడితేఁ దన తండ్రి యిదంతయుఁ జూచి బిక్కమొగము వేసితే నామె దేశమును రక్షించునఁట వీరులు శూరులు నామె గర్భ శుక్తి ముక్తాఫలాల వలెఁ బుట్టెదరఁట. మంచి చిత్త సంస్కారము యోగ్యత యామెయందుఁ గనఁబడునఁట. ఆమెద్వారమున వెనుకకు వెళ్ళే స్వరాజ్యము దగ్గరకువచ్చునఁట కాఁబట్టి సారాంశమేమంటే దండ్రి యంటఁగట్టిన సంబంధమున కామె బాధ్యురాలు కాదు. కనుకఁ దన యకాల మరణానకుఁగాని తనదుర్బలసంతానమునకుఁగాని యామె బాధ్యురాలు కాఁజాలదు."

ఇది యాధునికుని వాదసారాంశము. ఈకుతర్కవాదమను గుద్దలితో హిందూసంఘమును బునాదులతోఁ బెకలించుచున్నాఁడు.

ప్రతిక్రియ ఏమిటి ?

నాకుఁదోఁచిన ప్రతిక్రియ యొక్కటే - బ్రాహ్మణధర్మమును బునరుద్ధరించుట - సనాతనధర్మవిశ్వాసమును బునః ప్రతిష్ఠ చేయుట. బ్రాహ్మణులు నామమాత్రావశిష్టులై యుండుటచేతనే యితరులు దూషించుచున్నారు. కనుక నీయపవాదముఁ దొలగించుటకై సనా

తనధర్మమును బునరుద్ధరించుటకై శంకరరామానుజాది మహానుభావు లుద్భవించిన యీ దక్షిణాపథమునకు నే నేకాకినై విషణ్ణహృదయముతో మీయొద్దకు వచ్చినాను.

శారదాశాసనమును హిందూమతముపేరిట ననుశాసించుటకుఁ గారణమేమి? హిందూమతమనగా నూరును పేరును లేనిదని వారిభావము. వివిధమతసిద్ధాంతములను సమన్వయము చేయుటవల్లనే హిందూమతమునకు రూపమేర్పడినదని వీరి భావము. ఇది యబద్ధము. సనాతనధర్మ సంయుతమైన దొకటి కలదు. ఆ సనాతనధర్మమే హిందూమతము. ఇప్పు డీహిందూమతమే దేశారిష్టము లకన్నింటికిని మూలకారణమని వీరు దూషించుచున్నారు. మనదేశ దాస్యమిందువల్లనే కలిగినదఁట. శిశుమరణములు పసిపిల్లలకు గుల్మములు పెరుగుటమొదలుకొని స్త్రీల క్షయవ్యాధులును మద్రాసులోని మంత్రివర్గపు కల్లోలములు మొదలుకొని వంగరాష్ట్రీయపుఁ గాంగ్రెసెన్నికల తగాదాల వఱకును నీ యరిష్టములన్నియు నీ హిందూమతము మూలముననే కలిగినవఁట. మనదేశములోని యైశ్వర్యము విదేశముల పాలగుచున్నదనియు దేశ సౌభాగ్యము నిర్వీర్యమగుచున్నదనియు దాదాభాయి నౌరోజీ మహానుభావుఁడు సిద్ధాంతముచేసి వెళ్ళిపోయెను. కాని యిపు డొక క్రొత్తసిద్ధాంతము పుట్టినది. ఈ సనాతనధర్మము యొక్క "రాక్షస పైశాచిక పీడాకర" సాంప్రదాయములమువల్ల స్త్రీలోకముయొక్క జవము క్షీణించి పోవుచున్నదఁట. సనాతనధర్మము నెన్ని రీతులఁదూలనాడఁదగునో యన్నిరీతులఁ దూలనాడిరి. దూషించినకొలందిని మనకదిమేలే. అసమ్మానమువలననే తపోవృద్ధి యగును. కాఁబట్టి మానమినుమడించిన పౌరుషముతో సనాతనధర్మవిశ్వాసమును సుస్థిరముగా నొనర్చి బ్రాహ్మణధర్మములను వేదవిధులను దిరిగి ప్రతిష్ఠించెదముగాక.

కాని మనయాత్మీయ శక్తులను విజృంభింపఁజేయుటకై ప్రభువుల సహాయమును నేనుగోరను. రాజాధిరాజైనను మనమాశ్రయింపవలసిన పనిలేదు. అట్లు రాజాశ్రయము వేడుట సనాతన ధర్మము

నకు ద్రోహము చేయుటయగును. మనమితరులను శపించుటగాని యిత రులపై దండెత్తెద మని బెదరించుటకాని నామతముకాదు. ఆవిద్య నాచేతఁగాదు.

ఒక యుపప్రశ్న:—విధినిషేధములు లేని స్వైరవిహారమా? లేక శాశ్వతమైన స్థిరధర్మములా? ఏవి మనకుఁగావలయును? ఈప్రశ్నకుఁ బ్రత్యుత్తర మొసంగుటయే యీ సభాప్రయోజనము.

శ్రీ శ్రీ పుష్పగిరి సంస్థానము వారు చెన్నపురి సనాతనధర్మసభకు ద్విశతరూప్యసాహాయ్యముతోఁ బంపిన శ్రీముఖము.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య ... శ్రీపుష్పగిరి పీఠాధీశ్వర శ్రీమదభినవోద్దండవిద్యాశంకర భారతీకరకమల సంజాత శ్రీమదభినవోద్దండ విద్యానరసింహ భారతీ స్వాములవారు.

అస్మ దత్యంత ప్రియశిష్యులును సనాతనధర్మబద్ధశ్రద్ధులును నగు నఖిలభారతసనాతనధర్మసభాకార్యదర్శిప్రభృత్యాస్తికాగ్రగణ్యుల కభీష్టసిద్ధ్యర్థము నారాయణస్మరణపూర్వకముగా వ్రాయించి పంపించిన పత్రిక:—

మేము నిజాము రాష్ట్రమునకుఁ జేరిన పరకాలమండలమున శ్రీ......పూజాతత్పరతచే నానందాబ్ధి నిమగ్నస్వాంతులమై యున్న వారము. సాంప్రతము:—

పదునాలుగు సంవత్సరముల యనంతరమే బాలికలకు వివాహము చేయవలయునని సర్వసాధారణముగాఁ బ్రవర్తించిన రాజ శాసన మతిభయంకరమును నింద్యమును సనాతనధర్మవిధ్వంసకమును ననువిషయమై సందేహింప నవసరము లేదు.

పురాణేతిహాసాదిపూర్వచరిత్ర పరిశీలన చేసినను వేనుఁడు మొదలగు ధర్మవిధ్వంసక ప్రభువులపరిపాలనసమయమందునను నిట్టి దుష్టశాసనము బయలు వెడలినట్లు గనుపట్టదు.

స్వీయవిద్యాపరిశ్రమము లేనట్టియు విదేశీయశిక్షావ్యాముగ్ధమానసులును ధర్మతత్త్వానభిజ్ఞులునగు కొందఱు భారతీయుల

ప్రోత్సాహముచేతనే యీశాసనము బయలువెడలినట్లూహింపఁ దగియున్నది. ఎట్లులైననేమి సర్వవిధముల నీశాసనము నిరోధింపఁదగినది. రాజశాసనము నుల్లంఘించిన ద్రవ్యవ్యయకారాగార ప్రాప్త్యాద్యనర్థపరంపరలు గలుగవచ్చునుగాని యీశ్వరాజ్ఞారూపములగు శ్రుతిస్మృతులనుల్లంఘించితిమేని చాతుర్వర్ణ్యమునకు స్వరూపోచ్ఛేదమే కలుగును. తమపితృదేవతలకును దమవంశమువారలకును దురుత్తరమగు నరకపాతము గలుగును.

ఈ సంగతులనన్నిటిని దయాళువులును సమచిత్తులునగు రాజప్రతినిధి ప్రభృతుల యెదుట మరల సవినయముగను సనిర్బంధముగను మనవిసేయవలయును. ఒకవేళ వారలు ధర్మవిధ్వంసకులపక్షమునే యవలంబించి మనముచేయు ప్రార్థనను నిరాకరించిరేని యప్పుడు ప్రాణమానభంగప్రసంగమునకును వెనుదీయక నిర్భయులై స్వధర్మసంరక్షణబద్ధపరికరులు కండని యస్మచ్ఛిష్యులకు హృదయపూర్వకముగా నాజ్ఞాపించుచున్నవారము.

“ధర్మం చర. ధర్మాన్న ప్రమదితవ్య” మని శ్రుతికలదు. “స్వధర్మే నిధనం శ్రేయ” యని లోకగురుండగు శ్రీకృష్ణభగవానుఁ డుపదేశించెను. “ధర్మో రక్షతి రక్షిత” యని జగజ్జనకుండగు మనువనెను. “న జాతు కామాన్న భయాన్న లోభా ద్ధర్మం జహ్యా జ్జీవిత స్యాపి హేతోః,” అని లోకాచార్యుండగు వ్యాసమహర్షి యుపదేశించెను. మేమును ధర్మరక్షణమునకై యనేకపర్యాయము లవతరించి యనర్థముల దొలఁగించిన యస్మదిష్టదేవులగు శ్రీశారదాచంద్రమౌళీశ్వరులను శిష్యుల యభీష్టసిద్ధికొఱకును సనాతన ధర్మరక్షణకొఱకును బ్రార్థించుచున్నవారము.

తమంతటనే సనాతన ధర్మసంరక్షణమునకయి పాటుపడెడి యాస్తికోత్తములును గురుదేవతాభక్తాగ్రగణ్యులును నగు మీబోంట్లకుఁ బత్రికాద్వారమునఁ దెలియఁజేయునది యింతకన్న నేమున్నది.

స్వస్త్యస్తు లోకేభ్య ఇతి శివమ్.

ఈసభయందు శ్రీ మల్లాది రామకృష్ణవిద్వచ్చయనులు
గారు చదివిన సంస్కృతోపన్యాసము:—

ఆర్యమహాశయాః ! సనాతనధర్మప్రవణాః !

అహ మాంధ్రదేశీయైః గుంటూరుకృష్ణామండలస్థైః ప్రతినిధితయా ప్రేషితః. అతో మదుక్తం కించిత్సాధ్వసాధు వావశ్యం శ్రోతవ్యం.

దేవభాషాయాం తేషు తేషు శాస్త్రేషు కృతబహుపరిశ్రమాః బహుషుదేశేషు లబ్ధప్రతిష్ఠా అపి వయం రాజకీయేషు దేశక్షేమసంపాదకేషు విషయే ష్వేతావత్పర్యంత ముదాసీనా స్స్వీయయా వృత్త్యా జీవంతో యథాలాభసంతోషిణ స్స్వధర్మానుష్ఠానప్రవణా స్స్వాధ్యాయప్రవచనపరా స్సంతో నివసామః. తత్కస్య హేతోః ? అస్మదీయా రాజభాషావిదోఽస్మాక మైహికాముష్మికకృత్యానా మప్రతిబంధేన దేశీయమహాజనసభా వ్యవస్థా (కాంగ్రెసు) ద్వారా పురపాలక సంఘ వ్యవస్థాద్వారాచ క్షేమం విధాస్యంతీతి. ఏవ మస్మదుపేక్షయా ఇదం ఫలం నిర్వృత్తం: అణకచతుర్భాగమూల్యస్య పత్రస్యాణకార్ధమూల్యత్వం, చండాలైస్సహ బ్రాహ్మణానా మేకపంక్తిభోజనం, చండాలానాం దేవాలయాది ప్రవేశాభ్యనుజ్ఞానం, విధవోద్వాహః, ఇత్యాది. అస్మిన్నప్యంశే శమప్రధానై ర్బ్రాహ్మణమహాపండితై రుదాసితం. యేచాధర్మరుచయ స్తే యథావాసన మనుతిష్ఠంత్వధర్మం, నాపృష్టః కస్యచిద్బ్రూయాదితిహి న్యాయఇతి.

ఇదానీంతు చతుర్దశవర్షానంతర, మేవ బాలికానాం వివాహాః కార్యాఇతి నిర్బంధశాసనేన నవనాగరక ప్రేరణయా నిర్వృత్తేన సర్వేపి సనాతనధర్మానుష్ఠాతారో వయం వజ్రఘాతేనైవ సమ్మూర్ఛితాః కథమపి లబ్ధసంజ్ఞాః దేశీయ మహాజనసభా

(కాంగ్రెసు) ముఖ్యప్రవర్తకేన గాంధి నామ్నాష్టాదశవర్షానంతర మేవ బాలికానాం వివాహః కార్యఇతి యదా రాజనికటంప్రతి పత్రం ప్రేషితం తదా సువిదిత మస్య ధర్మవిధ్వంసకత్వం. ఐహికసుఖస్య సంకోచకం శాస్త్ర మస్మాభి ర్నాద్రియతఇతి బహువార ముద్ఘోషితం కాంగ్రెసుసభ్యైః.

అత ఏతాదృశానా మభిప్రాయానురోధేన ప్రచాల్యమానా కాంగ్రెసుసభా నాస్మాభి రాద్రియతే. తద్విఘ్న కరణఏవ బద్ధ పరి కరా వయం. సనాతనధర్మే ణాంశతోపి విరోధిన్యా యయాకయాపి సభయా నాస్మాకం సంబంధోభిమతః. అస్మాకం కేంద్రస్థానం కాశీస్థా బ్రాహ్మణమహాసమ్మేళనసభా. అస్మదీయ సనాతన ధర్మపక్షస్య నాయ కౌ మాన్యతమౌ శ్రీపంచానన తర్కరత్నభట్టాచార్య ద్రావిడ లక్ష్మణ శాస్త్రిణౌ. తదనుయాయినో వయం. అస్మదనుయాయినో దేశీయా స్సనాతనధర్మనిరతాః పరస్సహస్రాః పురుషధౌరేయా స్తాదృశ్య స్త్రియశ్చ. శ్లో॥ శమప్రధానేషు తపోధనేషు గూఢంహి దాహాత్మక మస్తి తేజః, స్పర్శానుకూలాఇవ సూర్యకాంతా స్తదన్యతేజోభిభవా ద్వమంతీతి ప్రశాంతానామపి జ్వలననిమిత్తం సర్వజ్ఞో మహాకవిః కాళి దాస ఉదాజహార.

అతః ధర్మవిధ్వంసకానాం గాంధి నెహ్రుప్రభృతీనాం ప్రాధా న్యేన ప్రచాల్యమానా కాంగ్రెసు సంస్థా నాస్మాకమభిమతా. తత్ప్ర తికూలాఏవ వయమి త్యస్యా మఖిలభారత వర్షీయమహాసభాయాం విజ్ఞాపయామః.

ఇ త్యాంధ్రదేశీయ సనాతనధర్మాభిమానీ
మల్లాది రామకృష్ణమహాగ్నిచిత్.

:o:

ఈసభయందు శ్రీ మల్లాది రామకృష్ణవిద్వచ్చయనులు
గారు చదివిన సంస్కృతోపన్యాసము:—

ఆర్యమహాశయాః ! సనాతనధర్మప్రవణాః !

అహ మాంధ్రదేశీయైః గుంటూరుకృష్ణామండలస్థైః ప్రతినిధి తయా ప్రేషితః. అతో మదుక్తం కించిత్సాధ్వసాధు వావశ్యం శ్రోతవ్యం.

దేవభాషాయాం తేషు తేషు శాస్త్రేషు కృతబహుపరిశ్రమాః బహుషు దేశేషు లబ్ధప్రతిష్ఠా అపి వయం రాజకీయేషు దేశక్షేమసంపాదకేషు విషయే ష్వేతావత్పర్యంత ముదాసీనా స్స్వీయయా వృత్త్యా జీవంతో యథాలాభసంతోషిణ స్స్వధర్మానుష్ఠానప్రవణా స్స్వాధ్యాయప్రవచనపరా స్సంతో నివసామః. తత్కస్య హేతోః ? అస్మదీయా రాజభాషావిదోఽస్మాక మైహికాముష్మికకృత్యానా మప్రతిబంధేన దేశీయమహాజనసభా వ్యవస్థా (కాంగ్రెసు) ద్వారా పురపాలక సంఘవ్యవస్థాద్వారాచ క్షేమం విధాస్యంతీతి. ఏవ మస్మదుపేక్షయా ఇదం ఫలం నిర్వృత్తం: అణకచతుర్భాగమూల్యస్య పత్రస్యాణకార్ధమూల్యత్వం, చండాలైస్సహ బ్రాహ్మణానా మేకపంక్తిభోజనం, చండాలానాం దేవాలయాది ప్రవేశాభ్యనుజ్ఞానం, విధవోద్వాహః, ఇత్యాది. అస్మిన్నప్యంశే శమప్రధానై ర్బ్రాహ్మణమహాపండితై రుదాసితం. యేచాధర్మరుచయ స్తే యథావాసన మనుతిష్ఠంత్వధర్మం, నాపృష్టః కస్యచిద్బ్రూయాదితిహి న్యాయఇతి.

ఇదానీంతు చతుర్దశవర్షానంతర, మేవ బాలికానాం వివాహాః కార్యాఇతి నిర్బంధశాసనేన నవనాగరక ప్రేరణయా నిర్వృత్తేన సర్వేపి సనాతనధర్మానుష్ఠాతారో వయం వజ్రఘాతేనైవ సమ్మూర్ఛితాః కథమపి లబ్ధసంజ్ఞాః దేశీయ మహాజనసభా

(కాంగ్రెసు) ముఖ్యప్రవర్తకేన గాంధి నామ్నాష్టాదశవర్షానంతర మేవ బాలికానాం వివాహః కార్యఇతి యదా రాజనికటం ప్రతి పత్రం ప్రేషితం తదా సువిదిత మస్య ధర్మవిధ్వంసకత్వం. ఐహికసుఖస్య సంకోచకం శాస్త్ర మస్మాభి ర్నాద్రియతఇతి బహువార ముద్ఘోషితం కాంగ్రెసుసభ్యైః.

అత ఏతాదృశానా మభిప్రాయానురోధేన ప్రచాల్యమానా కాంగ్రెసుసభా నాస్మాభి రాద్రియతే. తద్విఘ్నకరణఏవ బద్ధ పరికరా వయం. సనాతనధర్మే ణాంశతోపి విరోధిన్యా యయాకయాపి సభయా నాస్మాకం సంబంధోభిమతః. అస్మాకం కేంద్రస్థానం కాశీస్థా బ్రాహ్మణమహాసమ్మేళనసభా. అస్మదీయ సనాతన ధర్మపక్షస్య నాయకా మాన్యతమా శ్రీపంచానన తర్కరత్నభట్టాచార్య ద్రావిడ లక్ష్మణ శాస్త్రిణౌ. తదనుయాయినో వయం. అస్మదనుయాయినో దేశీయా స్సనాతనధర్మనిరతాః పరస్సహస్రాః పురుషధౌరేయా స్తాదృశ్య స్త్రియశ్చ. శ్లో॥ శమప్రధానేషు తపోధనేషు గూఢంహి దాహాత్మక మస్తి తేజః, స్పర్శానుకూలాఇవ సూర్యకాంతా స్తదన్యతేజోభిభవా ద్వమంతీతి ప్రశాంతానామపి జ్వలననిమిత్తం సర్వజ్ఞో మహాకవిః కాళిదాస ఉదాజహార.

అతః ధర్మవిధ్వంసకానాం గాంధి నెహ్రూప్రభృతీనాం ప్రాధాన్యేన ప్రచాల్యమానా కాంగ్రెసు సంస్థా నాస్మాకమభిమతా. తత్ప్రతికూలా ఏవ వయమి త్యస్యా మఖిలభారత వర్షీయమహాసభాయాం విజ్ఞాపయామః.

ఇ త్యాంధ్రదేశీయ సనాతనధర్మాభిమానీ
మల్లాది రామకృష్ణమహాగ్నిచిత్

———— ౦. ————

సనాతన ధర్మావలంబులకొక మనవి.

సనాతనధర్మసంరక్షణతత్పరులగు సోదరులారా!

శారదాగారిధర్మమున హిందూసంఘమునఁ గలరా వ్యాపించినది. దాని నిర్మూలించుటకుఁ బురుషప్రయత్నితములైన తీర్మానములు ధర్మశాస్త్ర చర్చామథములుఁ జాలినవికావు. ఈ భయంకరజ్వరము శాసన రూపమున నేప్రిలు 1 వ తేది ధర్మదేవతను ప్రతిఘటింపనున్నది. విషయవిమర్శనలు ప్రతివిమర్శనలు, వ్యక్తిదూషణలు మొదలగు వ్యాసంగములతోఁ గాలయాపన మొనర్చిన మనము ధర్మదేవత నీ శారదాగారికి బలియొసంగిన మహాపాతకమునకు లోనగుదుము. ఈ విషయమును ప్రభుత్వమువారితోఁగాని ప్రభుత్వోపజీవులతోఁగాని దేశభక్తులమనుకొను సంఘవిద్రోహులతోఁగాని సంప్రతించుటయు నిష్ఫలము. స్త్రీయోన్నతి వాంఛించుదేశదాసమ్మన్యులతో మనకు నిమిత్తము లేదు. ఇంతవఱకే పవిత్రధర్మము లోకసూత్రమై సంఘమునకుఁ బునాదియై యున్నదో యామహా బీజమగు పవిత్రధర్మము సంరక్షించు తలంపుగలవారికి శాసనోల్లంఘనముకన్న గత్యంతరము లేదు. పవిత్రభారతధర్మ దేవతనీశాసన రాక్షసుని కరాళవదనమునఁబడకుండ సంరక్షింపఁదలంతురా? మీయాఁడు వారిని భయంకరవ్యభిచారదవానలమునుండి తప్పింపఁ దలంతురా? సత్యాగ్రహముపూనుఁడు. ధర్మపరులగు సోదరులు ప్రతియూరసభలు గావించి కర్తవ్యము నచిరకాలమున నాచరణకుఁ దెండు. ఇంతవఱకే పవిత్రపాతివ్రత్య తేజము లోకాదర్శకమై భారతీయోన్నతికిఁ గారణమైయున్నదో యా సనాతనధర్మ మంతరించిన లోకము నిర్జీవమగుటకు సందేహము లేదు.

ఇప్పటికే పాశ్చాత్యనాగరకత మనలను స్వమత స్వకర్మ స్వధర్మ విదూరులుగా నొనర్చినది. మన వేషము మన భాష నాశన మొనర్చినది. కాని కొంతవఱకు సంఘము బలిష్ఠమైనదగుటచే భారతీయుల మనుకొనుటకుఁ దగుదుమనుకొనుచున్నాము. కావున నీశాసనమును గూర్చి త్వరలో సమాలోచించి సభలలోని తీర్మానములు సభలలోనే.

యాంతిపోవకుండ భారతసోదరవర్గము, అందు నాంధ్రసోదరులుఁ ద్వరలో నాచరణకుఁ జేవలసినదిగా నుద్బోధించుచున్నాను. ధర్మ ఏవ జయతి !

ఈరంకి వేంకట కృష్ణమూర్తి.

" కర్నూల్ మణ్డల వర్ణాశ్రమధర్మరక్షకమహాసభ. "

1929 సం॥ డిశంబర్ నెల 8 వ తేదీ భానువారము సాయంకాల మలుకూరివారి సీతారాములవారి యాలయములోఁ దల్లము గోవిందప్పసెట్టిగా రక్కయ్యగారి యారాధనాంగ బ్రాహ్మణ సమారాధనయయినపిదప నొకమహాసభ జరిగినది. ఇందులో ననేక స్త్రీ పురుషులు పాల్గొనిరి. వకీల్ కావేరిరావుగారికుమారులు, కే. నరసింహారావుగా రధ్యక్షత వహించిరి. సభకు వచ్చిన కొందఱి నామములు వ్రాయనైనది.

౧. గుడిపల్లి శేషయ్యగారు. వైసుప్రసిడెంటుసభ కర్నూలు
౨. నారాయణశాస్త్రులు. మించెర్ బజారు కర్నూలు.
3. రావిప్రోలు సోమయ్యగారు. కర్నూల్.
౪. వాకాల శేషయ్యగారు. కర్నూలు.
౫. బొమ్మిడి శీతారామయ్యగారు. కర్నూలు.
౬. కే. నరసింహరావుగారు. కర్నూలు.
౭. తల్లము గోవిందప్ప శ్రేష్ఠిగారు. కర్నూలు.
౮. తల్లము వెంకటకృష్ణయ్య శ్రేష్ఠిగారు. కర్నూలు.

తీర్మానములు:—వైస్రాయిగారు శారదాశాసనమును సంపూర్ణముగ రద్దుచేయవలెనని యధ్యక్షులు తంతియిచ్చుట కీసభవారను మోదించుచున్నారు.

కర్నూలు,
9-12-29

కే. నరసింగరావు.
పుల్లాపంతుల రామచంద్రయ్యశర్మ
సెక్రటరీ

—:o:—

ఉపోద్ఘాతము.

———.o:———

"ఆరోగ్యకామేశ్వరి"

అను నామముచేతనే యియ్యది యారోగ్యార్థ మేర్పడిన కామేశ్వరీస్తుతియని స్ఫుటమగుచున్నది గదా! ఇక నిది యెవరియారోగ్యమునకై యెవరు రచించిరను నంశమును గబ్బమే వివరించెడిని. ఇందుఁగలపద్యములు రెండువందల కొకటిరెండుకన్న మించవు. ఇం దొకచో గ్రంథకర్తవయస్సు 50 వత్సరము లనియు వేఱొకట నఱువదికి దాఁటెననియుఁ గన్పట్టుటంజేసి స్థూలదృష్టిగాఁ జదివికొనువారలకుఁ బరస్పరవిరోధము స్ఫురించెడిని. గ్రంథకర్త దీని నేఁబదివత్సరములప్రాయమున మొదలిడి యఱువదికిలోపునఁ బూర్తిచేసెనని గ్రహింపఁదగు. అగుచో నీస్వల్పగ్రంథమున కిన్నియేండ్లు పట్టెనా? యనుశంక కవకాశము కలిగెడిని. తత్త్వమిది- రోగప్రకోపసమయములయం దప్పుడప్పుడు వివశముగా దొరలిన కవిత్వమేగాని యియ్యది యిట్లు రచింపవలె నను నుద్దేశముతో దీక్షపట్టి రచించినది కాదని సమాధానము చెప్పికోఁదగు. సుమా రెనిమిది వత్సరముల కాలములోని యీపద్యములనుసంశము జ్యోతిశ్శాస్త్రపరివేశము కలవారలకు నిందలియంశములవలననే మిక్కిలి సుగమము. జననకాలమునకుఁ గొంత చంద్రమహాదశ భుక్తమైనది. శేషము సుమారైదేడులు, పిదపఁ గుజమహాదశ యేడువత్సరములు. పిమ్మట రాహుమహాదశలో రాహ్వంతరము రెండువత్సరముల పైచిల్లర. వ్యాధిప్రారంభము చంద్రునిలో నేయైనను దానిప్రకోపావస్థ కుజదశాప్రారంభము మొదలుకొని కనుకఁ గుజదశ సర్వమును రాహువులో స్వల్పకాలమును ఈపద్యరచన కాస్పదమని విజ్ఞు లెఱుఁగఁగలరు- చంద్రదశలో సర్వసామాన్యముగా నున్నప్పుడు కేవలము మందులమీఁదనే యాధారపడి పిమ్మట నీయుపాయ మాపక్రమింపఁబడినది.

"ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ"

అని భగవద్గీత. మొత్తముమీఁద విచారింపఁగా నీవ్యాధి జననమాదిగా సుమా రైదువత్సరములవఱ కొకరీతిగానుండి పిమ్మటఁ బదివత్సరములవఱకుఁ బ్రకోపావస్థలో నుండి పదపడి సుమారు రెండేం డ్లొకమాదిరిగానుండి యటుపైని రెండేండ్లు మిగుల నొగిలియుండి పదియేనవయేడు ప్రవేశించునప్పటికి నామమాత్రావశిష్టమైనదని చదువరులు గ్రహింపఁగలరు. ఇట్టిబండవ్యాధులకు భగవదారాధనమే యౌషధసేవకన్న ముఖ్యమని నేను నిశ్చయించికొన్నాఁడను- మనపూర్వులుగూడ—

"ఉచ్ఛాంతి శాన్త్యై ర్దానై ర్జపహోమసురార్చనైః"

అని లిఖించియున్నారు- ఔషధసేవయు జరిగినది. వైద్యుల సమ్మానములును జరిగినవి. ఎన్నియేని జరుగుఁగాక, అవియన్నియు నొకతల, ఇది యొకతల; ఇదియే యెక్కుడుపనిచేసినదేమో యనికూడ నే ననుకొనుచుంటిని- కొమరునివిషయమున నే కాక స్వవిషయమునఁగూడ మున్ను నే నిట్లే ప్రయత్నించితిని. అయ్యది మా కామేశ్వరీశతకమున నచ్చటచ్చట గోచరించెడిని- ఇందుఁగూడఁ బైసంగతి నొండొకపద్యము తెల్పెడిని- ఎవరో మహాదృష్టవంతులుతప్ప లోకములోని సంతానవంతులెల్ల నిట్లే శ్రమపడుదురుగాని కవులుపడిన పరిశ్రమ కావ్యరూపమును దాల్చుటచే నెల్లరకుఁ దెలిసెడిని- ఇతరుల దట్లు కాదు.

చ॥ కొడుకులు గల్గుదాఁక నొకకొన్ని దినమ్ములు చింత, నందనుల్
వొడమిన నాయువుల్ బలము బుద్ధియు విద్యయుఁ జాలఁగల్గఁగా
నుడుగనిచింత, కల్గి తను నోలి భజింపనిచింత; తండ్రి కె
ప్పుడుఁ గడుఁ జింత సేయుదురు పుత్త్రులు శత్త్రులుగాక మిత్త్రులే.

అని యొకకవి చెప్పియున్నాఁడు.

నేను బందరులోనున్నకాలమున విశేషించి కవితాపరిశ్రమ సేయుటచే ననారోగ్యమేర్పడి స్వగ్రామము ప్రవేశించినపిమ్మట నీవ్యాసంగమునుండి పూర్తిగా విరమించితిని. అట్టిస్థితిలో నీరచన యనివార్యముగా ఘటించినది. ఇదియేకాక యనివార్యముగా— "మల్లేశ్వర విజ్ఞప్తి"

అను పేరున నొక యాఱువందలపద్యములుగూడ దొరలినవి- అవిగూడ నించుమించుగా నొకమాదిరి రోగాపనయనమునకే యుపకరించెడిని- కాని యీరోగమునకును దానికిని గొండొక భేదము కలదు- ఆభేదము నీక్రిందిపద్యము తెల్పఁగలదు—

మ॥ కొమరుల్ రోగవిముక్తఁజేయుమని మ్రొక్కుల్ మ్రొక్కితి నీదుపెం
డ్లము కామేశ్వరి, కాజగజ్జననియున్ నాకోర్కి పూరించె; గ్రా
మమహారోగము వాపుమంచిపుడు నిన్ బ్రార్థించితి, "నీదుచి
త్తము నాభాగ్యము" పిమ్మటన్, దగదు మాంద్యమ్మిందు మల్లేశ్వరా ॥ ౧

ఆమహారోగస్వరూప మెట్టిదోయని శంక కలుగకమానదు—ఆశంక నీక్రింది పద్యము తొలఁగించెడిని—

మ॥ కలరాగాని మశూచిగాని మఱి రోగా లేవియేఁగాని యీ
ఖలచిత్తుల్ బలె గ్రామముల్ జెఱుప, వీకర్మశ్వపాకాయతిన్
బల మేదింపఁగదయ్య! లోకులకు నాపత్కారు లీతుంటరుల్
నిలువెల్లన్ విషపుంజముల్ నిలుపుమీ నీచూపు మల్లేశ్వరా ॥ ౨

ఈరెండుకబ్బములును ననివార్యములగుటచే రచింపఁబడినవే కాని తదితరరచనకు బుద్ధి ప్రసరించుట లేదు- ప్రస్తుతము శ్రీ శ్రీ బొబ్బిలిరాజుగారి పట్టాభిషేకచరిత్రము రచింపవలసియున్నది- వాగ్దేవతానుగ్రహానుసారము తద్రచన నెఱవేరవలయును. ప్రస్తుతగ్రంథము తుట్టతుద నొకపద్య మీవిషయమున కంతగా సందర్భించునది కాకున్నను శ్రీ శ్రీ రావు రామయాంబా బహద్దరు జమీందారుగారినిగూర్చి రచింపఁబడినది- ఇటీవల ననఁగా, బందరునుండి స్వగ్రామము ప్రవేశించిన కొలఁదివత్సరముల నుండి యిందనుక నన్ను నాయింటనె యుంచి నెలకు నిరువదియైదురూపికలచొప్పున నుపకారవేతన మనుపేరున నేవిధమైన ప్రత్యుపకారము నభిలషింపకయే యొసఁగుచున్న కృతయుగదాత్రీపతంసము నెడల నీమాత్రము కృతజ్ఞత చూపుటకు సంతసింపనివా రుండరని నానమ్మకము- ఇట్లుచూపుట గ్రంథకర్తల యాచారమే—

"శృంగబేరపురాధీశా ద్రామతో లబ్ధజీవికః"

అని నాగేశోపాధ్యాయులు కృతజ్ఞతం దెలిపెను- నేను స్వయముగాఁ బ్రూఫు చూడకున్నను జాల నిర్దుష్టముగా దీనిని ముద్రించిన చంద్రికాప్రెస్సువారి నెంతయు నభినందించుచున్నాను.

కడియము,
20—10—'29.

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి,
శతావధాని.

---

౧౩౧ వ పద్యములోని 'దోశోగ' యనుపదము 'దూశోగ' యని సవరించుకొనునది.

సీ॥ అర్చితంబై యెద్ది యఘములం బోకార్చి యర్చితంబుగఁజేయు నఖిలజగము
వినుతింపఁబడి యెద్ది విలయితకలుషమై వినుతంబులం జల్పు విష్టపముల
చదువంగఁబడుచు యత్సంబంధపద్యము ల్పంకంబు నవలయం బొఱఁదోలు
ధ్యానింపఁబడి యెది మానసంబునఁబుట్టు వృజినంబులన్నింటి వెడలనడఁచు
అహరహమ్ముగూడ నట్టి సాలగ్రామఁ బరఁగు హరిని ద్వారవతిని గలిపి
కొలువ ముగితిగలుగు. నలఘుచాతుర్మాస్య దర్శనంబె మోక్షదాయకంబు.

కం॥ సాలగ్రామగహరికిం జాల నివేదింపఁబడిన శాల్యన్నంబుల్
మేలగు నభిషేకోదక మాలలి సేవింప నింక నఘాగఁగవలెనే. ౧౦౩౨

ఆ॥ అగ్గలంపుభక్తి నల్ల సాలగ్రామశిలకు నర్పణంబు సేయఁబడిన
తిలలు బహుపవిత్రము లలుపుఁ-జాతుర్మాస్య నంతకును విశేష మవరజాగ్ర్య !

తే॥ వాఁడు లక్ష్మిసమేతుండు వసుధనెపుడు-వాఁడు ధనధాన్యసహితుండు-వాఁడు భాగ్య
వర్గ్రహంబుల జనియించు-వాని శ్రీసనాథవిష్ణునిగా నెఱుంగవలెఁజుమ్ము. ౧౦౩౪

కం॥ సాలగ్రామస్థిత వనమాలిం బూజించువాని మందిరమందున్
శ్రీలక్ష్మి సుస్థిరంబుగ హాళిని వసియించు శూద్రిజా ! యేమందున్ ౧౦౩౫

తే॥ ఎంతవఱ కచ్యుతుఁడు యజింపఁబడఁడో యంతవఱకె దరిద్రత యవనిఁ బ్రజకు.
అంతదాఁకనె గర్జించు నఘచయంబు-నంతదాఁకనె క్లేశంబు లంగమందు. ౧౦౩౬

కం॥ ఆ గరుడధ్వజుఁ డెచ్చట బాగుగఁ బూజింపఁబడునొ పంచక్రోశం
బొఁగడుఁ బావన-మచ్చటి కేగఁగలే వశుభము లిఁక సేమనవలయున్. ౧౦౩౭

ఆ॥ అదె మహాతపంబు-నదియె మహాభాగ్య మదియె మోక్ష మెచట నాద్యుఁడగుచు
లలివహించునట్టి లక్ష్మీశుపూజనం బాచరింపఁబడునొ యలఘుభక్తి. ౧౦౩౮

సీ॥ ఏయింటిలోపల నెంతయు రాణమై వర్తించు దక్షిణావర్తశంఖ
మేమందిరంబున నెపుడును సుస్థిరంబగు లక్ష్మినారాయణాత్మకంబు
ఏయగారంబునఁ గృష్ణసారంబగు తులసీమహీజంబు లలివహించు
ఏభవనంబున శోభాయమానమై ద్వారవతీశిల గూరియుండు
అచట శ్రీయును విజయంబు హరియు ముక్తి యుండుశ్రీలక్ష్మినారాయణుండుతను య
జించువానికిఁ బుణ్యంబు నించు.వాఁడు తత్క్షణంబున ముక్తుఁడౌఁ దప్పకుండ.

కం॥ చాతుర్మాస్యను లక్ష్మ్యన్వితముగ మతింత యర్చనీయుఁడు హరి-యా
పీతాంబరధరు ధ్యానము పాతకహరమగు.గరంబు హైజవన ! వెసన్. ౧౦౪౦

కం॥ తులసీమంజరులను హరి నలచాతుర్మాస్యమున సమర్చించెడివా
రలు మరలం బుట్టరు-శ్రీఫలదళములఁ బూజసేయఁ బాపము లడఁగున్. ౧౦౪౧
ఆ॥ జగదధీశుఁడగుచు జగమెల్ల వ్యాపించి యెవఁడు సృష్టిలయము లెపుడుఁ జేయు
యత్నపూర్వకముగ నవ్వాఁడె సేవ్యుండు. కుంద దింక వానిఁ బొందు జనము.

—♦ రామనామమంత్రమంత్రమహిమము. ♦—

సీ॥ వీరబాహుండును వీరభద్రుండును వీరసేనుండును భృంగిరాజు
రుచి తుటి నందీశ్వరుఁడు పుష్పదంతుండు కంటక విఘట వికంటకులును
మాలాధరోత్కటుల్ మతి హర కేశులు పాశధరుండు విభద్రకుఁడును
నరనుండు శృంగియు నరక పుణ్యోత్కటుల్ కణప మహాభద్ర కాలపులును
కాల ధనప భద్రక ధనద రక్తలోచన విరోచనులు వృషవాసువుఁడును
పారద వికటాఖ్య పంచశీర్ష ధ్వాంక్షి సింహవక్త్ర దీర్ఘజిహ్వాముఖులు ౧౦౪౩
కం॥ తుండియు హంసక్రియును, బ్రచండుండు మహాద్భుతుండు శాలిగ్రాహా
ఖ్యుండు త్రిశీర్షుఁడు మొదలగు దండిగణములు తిగకోట్లు తన సవిధమునన్
ఆ॥ భద్రకాళిఁగూడి "రుద్ర! జయజయ" యంచుచ్చరవము సేయుచుండ నొక్క
కాలమందు శివుఁడు కైలాసశిఖరమం దగజతోడఁ బరమమైన శ్రీని ౧౦౪౫
కం॥ భూతప్రేతపిశాచము లేతెంచి సమీపమునను నెంతయు నుతి సం
ప్రీతుని జేయఁగ నుండుడుఁ దోతెంచె వసంతమటుకు ద్రుపులు రహింపన్ ౧౦౪౬
సీ॥ క్రొత్తమొగ్గలతోడ నత్తఱిఁ జెట్లు కరంబు ప్రకాశమానంబులయ్యె.
మందమందంబుగా మలయానిలము వీచెఁ. గవిచయంబునకయ్యెఁ గడుసుఖంబు
పుష్పించి కింశుకభూమీరుహములు వియోగిమానసముల నూపఁ దొడఁగె.
కామవికారసంక్రాంతంబులై బిట్టు ద్వంద్వముల్ క్రీడింపఁ దారసిల్లె.
అట్టి గాఢసమయమందు మనంబు లున్మాదయుతములగుట నదిఁ దలంచి
దండధారియగుచు దండను వసియించు నందికిం బినాకి నయనసంజ్ఞ ౧౦౪౭
క॥ సలిపిన నవు డాతఁడు "చాపలదోషము చాలుఁ జాలుఁ, బనివిని యిఁకమీ
రలు తపమునలుపుఁడీ గణము లనుటయుఁ దపంబువారు మొదలిడి రంతన్
ఆ॥ అపుడు విశ్వజననియైన భవాని "యీయక్షమాల నీదుహస్తమందు
సతముఁ గానఁబడెడు శంకరా! యేమిజపింతో చెపుము, కలిగె సంశయంబు.
సీ॥ నీవొకండవెకాదె నిఖిలభూతములకు నాదిమఁడవు సకలాధిపతివి.
జననియు జనకుఁడుం గనబడఁ డెట నీకుఁ. బుట్టంబులేనియుఁ జూడఁబడరు.

జాతి యియ్యదియంచు సరిగ నేర నెఱుంగ. నేనును నెఱుఁగ నీ కితరముం గ
నుటురుకష్టమున విడ్చు చుచ్ఛ్వాసనిశ్వాసములు జపించెదు నిత్య మలఘు భక్తి.
లేదు నీకంటె నన్యంబు లేశమేని. యేది మది నీవు ధ్యానింతో యేమొ నీకు
నేను బ్రాణప్రియనె యైనయెడల నాకు నుడువు మదిదేవ! యని గౌరి యొడలు పుడికి.

ఆ॥ అడుగ శంభుఁ డిట్టులను. "హరినామసహస్రసార మెపుడు ధ్యాయమాన.
మవ్విధమున సప్తమావతారంబగు రాము నామ మెపుడు రహిఁ జపింతు. ౧౦౯౧

ఆ॥ బ్రహ్మరూపమైన ద్వాదశాక్షరము సనాతనంబు నేను నగకుమారి!
అక్షమాలఁబూని యన్వహంబు జపింతుఁ బద్మనాభుకరుణఁ బడయుటొంటె.

క॥ ఇరువదినాలుగువిధముల ధరణిం బ్రాదుర్భవించి తన రారెడి శ్రీ
హరి సద్గుణములు నిరతముఁ గరమర్థిని మననసేతుఁ గాంతామణిరో! ౧౦౯౩

తే॥ తద్గుణంబుల సారంబుఁ దత్ఫలంబుఁ ద్ర్యక్షరంబును గ్రామత్రయాన్వితము స
బిందువును నగు ప్రణవంబు డెందమందు సతము ధ్యానించుచుందు నోచపలనయన!

ఆ॥ వేదసారమిద్ది. విష్టపాధారంబు. నిత్యమును. జడంబు నిర్మలంబు.
ద్వ్యక్షరంబు. శాంత. మమృతంబు. సద్రూప. మమృతతుల్యమును. నియామకంబు.

ఆ॥ దీనిఁ దెలిసికొనినఁ ద్రెళ్ళు సంసారబంధనము క్షణములోన జనములకును.
జనమునుండి కల్మషసహస్రములు వాయు. నిదియె పరమగుహ్య మేణనయన!

ఆ॥ ఇదె మహామహస్సు ముదితరో! లోకమం దిదియె దుర్లభార్థ మెంచిచూడ.
ఇదె త్రిలోకములకు నెంతయు భూషణం. బిదియె జన్మకోటి నొదవునదియు.

ఆ॥ ఇందుబింబముఖిరో! యీద్వాదశాక్షరచింతనంబె యఘను శ్రేష్ఠమైన
జ్ఞాన. మందుఁగూడ సరిగఁ జాతుర్మాస్యఁ జేయ బ్రహ్మదంబు. చింతితదము.

క॥ ఈయక్షరజస్తోత్రముఁ బాయక యెల్లప్డు మదిని బాఠ్యానఁ గ్రియ నే
ధీయుక్తుఁ డాశ్రయించునొ యాయన యిఁకఁ బుట్టఁబోవఁ డవనీస్థలిలోన్.

తే॥ ద్వాదశాక్షరమహిమంబుఁ దప్పకుండ వర్ణనము సేయుటకుఁ జతుర్వదనునకును
కాదుశక్యము. వేనోళ్ళ కాద్రివేయుపతికి సహిత మశక్య మిప్పలి తలంప. ౧౦౬౦

ఆ॥ జప్యమైనయట్టి సన్మంత్రమియ్యది. స్తుతము ధ్యాతమగుచు క్షోణి సర్వ
మాసములను నఘము మాపుఁ. జాతుర్మాస్యమున విశేష మింక ననఘచరిత!

ఆ॥ శ్రుతుల స్మృతిపురాణతతుల నుసార మీద్వాదశాక్షరంబు తథ్యముగను:
చింతితార్థసిద్ధి చింతనమునన యా. యామ్యపుణ్యదాన. మమృతదంబు.

ఆ॥ ప్రణవసహితమైన ద్వాదశాక్షరమును విప్రబాహుజాతవిశులు మువురు
జపము సేయ మోక్షసామ్రాజ్యమబ్బు. స్త్రీశూద్రులకును దగదుచూ ప్రణవము.

ఆ॥ ప్రకృతులందఱికిని ద్వాదశాక్షరమంత్రజపము పనికిరాదు సత్యముగను.
విప్రభక్తిఁ గాన విష్ణుకీర్తన కాయశోషణములె వారి సుగతిఁ జేర్చు. ౧౦౬౪
ఉ॥ వారికి రామనామమె యవశ్యము జప్యము కోట్యతీతమా.
ఆరయ రామరామయను ద్వ్యక్షరమంత్రము సర్వపాపసం
హారకమౌను. నిల్వఁబడి యధ్వగుఁడౌచు శయానుఁడయ్యు నీ
శ్రీరఘురామకీర్తనము చేసిన విష్ణుగణత్వమొందెడిన్. ౧౦౬౫
తే॥ రామయనియెడి రెండక్షరములమంత్ర మగును బో మంత్రకోటిశతాధికంబు
ప్రకృతులందఱికిని నది పాపనాశకముగఁ జెప్పంగఁబడియెడి హిమగిరిభవ!
క॥ చాతుర్మాస్యనె యగుచో నేతచ్ఛ్రీరామమంత్ర మెంతయు ఫలదం.
బీతీరు మంత్రరాజము చాతుర్మాస్యను లభించు సద్భక్తులకున్ ౧౦౬౭
తే॥ రామనామముకంటె నీరసఁ బ్రశస్తమగుచుఁ బఠనీయమైనది యగుపడ దెట
రామనామాశ్రయులకు నోరాజముఖిరో! యామ్యయాతన యుండ దేమనివచింతు.
తే॥ విగ్రహంబులు ప్రతికముల్ విఘ్నకరము లైన దోషంబు లన్నియు నగకుమారి!
రామనామంబుచేనె విరామమొందు. నల్ప కీవిషయంబునం జర్చయింక. ౧౦౬౯
ఉ॥ స్థావరజంగమాత్మమగు సర్వజగంబున నంతరాత్మయై
యేయెడయున్ రమించుట నృగేక్షణ! రాముఁడునాఁ బ్రకీర్తితుం.
డా వరరామమంత్ర మఖిలార్థనుసాధక. మెల్లజాడ్యముల్
పోవును దజ్జపంబునను. బూర్ణజయంబు రణోర్విఁ గల్గెడిన్. ౧౦౭౦
ఆ॥ అఖిలతీర్థఫలద మా రామమంత్రంబు. కామదంబు కరము క్ష్మామరులకు.
రామచంద్రయనుచు రామయటంచు నుదాహరింతు రిదానిఁ దద్జనులు ౧౦౭౧
ఉ॥ ద్వ్యక్షరరామమంత్రజపతత్పరుకార్యము సిద్ధిపొందు వా
మాక్షి! గుణాకరంబయిన యమ్మనురాజము రాము సత్కటా
క్షేక్షణగోరి వేల్పులును నెంతయుభక్తి జపింతురిగాన నీ
వీక్షణనాది తజ్జపము నెల్లపుడుం బొనరించుచుండుమా. ౧౦౭౨
ఆ॥ రామనామజపము రహిమైనొనర్చువాఁ డఖిలకల్మషములఁ ద్యక్తుఁడగును.
రామనామమునకె నామసహస్రజంబైనయట్టి పుణ్య మబ్బఁగలదు. ౧౦౭౩
క॥ చాతుర్మాస్యనుబదిరె శ్లైతత్పుణ్యంబు మిగులు. హీనకులుల దౌ
పాతకమంతయు దగ్ధంబైతీరును దజ్జపమున నదీంద్రసుతా! ౧౦౭౪
ఆ॥ అంతరాత్మయైన యారాముఁ డివ్విశ్వమెల్లనిండి తేజ మినుమడింప
క్షణములోనఁ బూర్వజన్మార్జిత స్థూలసూక్ష్మపాపములను నుగ్గుఁ జేయు.

౯ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసర్కిలిన స్పెక్టరు, నర్సారావుపేట

౧౦ నారాయణరావుగారు, దాతారుపల్లె

౧౧ రంగరాజు గోపాలకిషనరావు దేశముఖుగారు-షాపురం.

౧౨ జూలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరు

౧౩ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౪ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ

౧౫ బేలూరి రామన్న గుప్తగారు, సదాశివునిపేట

౧౬ రాచూరి సుబ్బయ్యగారు – శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి

౧౭ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు – ముసలాపురం

౧౮ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు – ముసలాపురం

౧౯ కప్పగంతు సుబ్బారావుగారు – పోలీసుసబిన స్పెక్టరు – కొమ్మాలపాడు.

౨౦ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట

౨౧ శ్యామాపంతుల గోపాలరావుగారు – హైదరాబాద్.

౨౨ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు – కొత్తాపురం

౨౩ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం

౨౪ తాళ్ళవెలిమ లింగన్న ముకద్దంగారు-గడిపెద్దాపురం

౨౫ కిషనరావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి

౨౬ వెంకటరాజయ్య, మక్తేదారుగారు – సీతారాంపురం

౨౭ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.

౨౮ కుంటుపల్లి రామారావుగారు, సంగెం.

౨౯ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు

౩౦ రాయచూరి బందేరావుగారు, అయినాపురం.

౩౧ కొండంభట్లగారి వెంకన్న గారు. గుమ్మడిదల

౩౨ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం

౩౩ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు-పెదవీడు.

౩౪ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె.

౩౫ కుంటుపల్లి అమృతరావుగారు-సంగెం.

౩౬ మాణిక్యంగారి బాలచంద్రయ్యగారు-హైదరాబాదు.

౩౭ టేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.

అభినవ సరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
4	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
5	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
6	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
7	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
8	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
9	సంగదోషము	...	0	3	0
10	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
11	వత్సలనీతిశతకము	...	0	1	0
12	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
13	వైశ్యశబ్దవిచారము	...	0	2	0
14	పురశ్చరణము	...	0	2	0
15	శంతనురాజచరిత్ర	...	0	14	0
16	వర్ణవ్యవస్థ	...	0	4	0
17	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
18	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
19	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
20	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
21	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
22	డిట్టో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
23	డిట్టో నాగరఖండము (3 సంపుటము)		1	8	0
24	భారతీయప్రబోధము (పిశుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
25	ధర్మనిర్ణయము.		0	4	0
26	భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,

గుంటూరు జిల్లా.